# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## సాంఘిక శాస్త్రం - పేపర్ - 2

(తెలుగు మీడియం)

## పార్టు - ఎ & బి

తరగతి : 10) (గరిష్ఠ మార్కులు : 40) (సమయం : 2-45 గం॥

మార్కులు : 410) పార్టు - ఎ

సూచనలు :


1. ప్రశ్నాపత్రము చదువుకోవటానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2-30 గంటలు కేటాయించబడినది.
2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.
3. పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.
4. మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.

### సెక్షన్ - 1

సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. 4 x 1 = 4

1. మొదటి ప్రపంచ యుద్ధానికి గల తక్షణ కారణం ఏమిటి?
2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఏవైనా రెండు సంక్షేమ పథకాల పేర్లను వ్రాయండి.
3. ఒక ఫ్యాక్టరీ యజమాని తాను ఉత్పత్తి చేసే వస్తువుల ధర సగానికి పడిపోయింది. ఈ ఫ్యాక్టరీ యజమానిగా ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి మీరైతే ఏమి చేస్తారో రాయండి.
4. ప్రక్కన ఇవ్వబడిన నైజీరియా పటంలో A తో సూచించిన ప్రదేశంలో నివసించే తెగ ప్రజలు ఎవరు?




[ Turn Over...

## సెక్షన్ - 2

సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 5 x 2 = 10

5. తీవ్ర మాంద్యంతో జర్మనీ ఎదుర్కొన్న సవాళ్ళు ఏమిటి?

6. కింది పేరాను చదివి వియత్నామీయులకు విద్య నేర్పినట్లయితే ఏ సమస్యలు వస్తాయని ఫ్రెంచివారు ఆందోళన చెందారో ఊహించి వ్రాయుము.

"ఫ్రెంచి వలస పాలకులు, వలస పాలిత (వియత్నాం) ప్రజలు అనాగరికులని తమ పాలనతో ఆధునిక నాగరికత ఫలాలను అందించటం తమ కర్తవ్యం అని వాళ్ళు భావించారు. స్థానికులను నాగరికులుగా చేయడానికి విద్య ఒక మార్గంగా భావించారు. ఫ్రెంచి వాళ్ళకు చదువుకున్న కార్మికుల అవసరం ఉంది. కానీ విద్యవల్ల సమస్యలు ఉత్పన్నమవుతాయని భయపడసాగారు".

7. కింది పేరాను చదివి బలం, శక్తి ఉన్నవాళ్ళకే ఈ ప్రపంచం చెందాలనే అభిప్రాయంపై వ్యాఖ్య రాయండి.

"భూమి ఎవరికి కేటాయింపబడిలేదు. ఎవరికీ బహుమతిగా కట్టబెట్టిలేదు. తమ హృదయాలలో దాన్ని జయించగల సాహసం, దాన్ని కాపాడుకోగల బలం, దాన్ని దున్నగల శ్రమ చేయగల ప్రజలకు దేవుడు దానిని ఉద్దేశించాడు. బలమైన జాతి తన జనాభాకి తగినట్టు సరిహద్దులను విస్తరించుకుంటుంది".

8. ప్రపంచ యుద్ధాలలో మిత్ర రాజ్యాలు, అక్షరాజ్యాల కూటములలో భాగస్వాములైన దేశాలతో కూడిన వర్గీకరణ పట్టికను తయారుచేయండి.

రష్యా, జపాన్, జర్మనీ, అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్.

9. ఇటీవల టర్కీలో ఆ దేశ ప్రభుత్వంపై సైనిక తిరుగుబాటు జరిగింది. ఈ విషయంలో అమెరికా హస్తం ఉంది అని టర్కీ భావిస్తుంది. ఈ సందర్భంలో అమెరికాపై టర్కీ ప్రతీకారం తీర్చుకోవాలని మీరు భావిస్తున్నారా? లేదా ఏమైనా ఇతర మార్గాలు ఉన్నాయా?

[ Contd...3

## సెక్షన్ - 41

సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. 4 x 4 = 16

10. 20వ శతాబ్దంలో సంభవించిన రెండు ప్రపంచ యుద్ధాలకు గల కారణాలను పేర్కొనండి.

(లేదా)

నైజీరియాతో పోల్చితే భారతదేశం, వియత్నాంలు స్వాతంత్ర్యం కోసం చాలా కష్టపడ్డాయి. కానీ నైజీరియా మరీ అంత కష్టపడాల్సి రాలేదు. దీనికి కొన్ని కారణాలను పేర్కొనండి.

11. వివిధ దేశాల జాతీయ ఉద్యమాలలో పాఠశాల విద్య పాత్రను ప్రశంసించుము.

(లేదా)

తీవ్ర ఆర్థిక మాంద్యంకు గురికాకుండా ఉండటానికి రష్యా దేశం అనుసరించిన సంస్కరణలు. పద్ధతులు ఏ విధంగా ఉపయోగపడ్డాయో ప్రశంసిస్తూ రాయండి.

12.

| | |
|---|---|
| 1. వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన | నవంబర్ 9, 1918 |
| 2. హిట్లర్ జర్మనీకి ఛాన్సలర్ కావడం | జనవరి 30, 1933 |
| 3. పోలండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబర్ 1, 1939 |
| 4. USSR పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| 5. యూదులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| 6. అమెరికా రెండవ ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబర్ 8, 1941 |
| 7. యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

పై పట్టికను చదివి, అర్థం చేసుకొని క్రింది ప్రశ్నలకు సమాధానం వ్రాయుము.

1) USSR ను విస్తరింపుము.

2) 1941 సం.లో జరిగిన ఏవైనా రెండు సంఘటనలను పేర్కొనండి.

3) వైమర్ గణతంత్ర ప్రభుత్వం మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఏ దేశంలో ఏర్పడింది?

4) రెండవ ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన కూటమి ఏది?

(లేదా)

[ Turn Over...

ప్రశ్న: 1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా – హంగేరి, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఇటలీ దేశాల మధ్య సైనిక ఖర్చు పెరిగి ఆయుధ పోటీ తీవ్రంగా పెరిగింది. 1880లో 132 మిలియన్ పౌండ్లు ఉన్న సైనిక ఖర్చు 1890లో 158 మిలియన్లుగా, 1990లో 205 మిలియన్లుగాను, 1910లో 288 మిలియన్లుగాను ఉంటూ 1914 నాటికి 397 మిలియన్ పౌండ్లకు సైనిక ఖర్చు పెరిగింది.

పైన ఇవ్వబడిన సమాచారం ఆధారంగా బార్ గ్రాఫ్‌ని తయారుచేయండి.

13. ఈ క్రింది పేరాను చదివి, మీకు ఇవ్వబడిన ప్రపంచ పటంలో గీతగీయబడిన దేశాలను గుర్తించుము.

మొదటి ప్రపంచ యుద్ధంలో విజేతలైన అతిపెద్ద ఐదు దేశాలైన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, జపాన్‌లు వర్సయిల్స్ శాంతి సమావేశంలో పాల్గొన్నాయి. అయితే రష్యాతో పాటు ఓటమి పాలైన జర్మనీ, ఆస్ట్రియా, టర్కీ దేశాలను ఈ సమావేశానికి ఆహ్వానించలేదు.

(లేదా)

మీకు ఇవ్వబడిన ప్రపంచ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

1) నాపాలం, ఏజెంట్ ఆరెంజ్ బాంబులను అమెరికా ఏ దేశంపై వేసింది?

2) 1928 నుండి ప్రణాళికలు అమలుచేసిన దేశం.

3) 1947లో బ్రిటన్ (ఇంగ్లీషు) నుండి స్వాతంత్ర్యం పొందిన దేశం.

4) చైనా రాజధాని.

Regd. No. : ______ **41-A** Marks : ______

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## సాంఘిక శాస్త్రం - పేపర్ - 2

(తెలుగు మీడియం)

## పార్టు - బి

తరగతి : 10 మార్కులు : 10

| సామర్థ్యాలు | వి.అ | ఇ.చ.వ్యా | స.నై | స.ఆ.ప్ర | ప.నై | ప్ర.సు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న నెం. | 1,5,10 & 14-31 | 6, 7 | 8, 12 | 2, 3, 9 | 4,13 & 32, 33 | 11 | 33 |
| కేటాయించిన మార్కులు | 16 | 4 | 6 | 4 | 6 | 4 | 40 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

విద్యార్థి పేరు : .................................................. క్రమసంఖ్య : ..................

సూచనలు : ఎ) క్రింది ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించి, దానిని సూచించు అక్షరమును బ్రాకెట్టు నందు రాయండి.

బి) ప్రతి ప్రశ్నకు ½ మార్కు.

సి) కొట్టివేతలు, దిద్దడం పరిగణనలోనికి తీసుకోబడవు. 20 x ½ = 10

14. క్రింది ఏ సంవత్సరంలో బ్రిటీష్ మహిళలకు ఓటుహక్కు లభించింది ( )

ఎ) 1915 బి) 1918 సి) 1919 డి) 1921

15. క్రింది వాటిని జతపరచండి. ( )

1) ఆర్చ్‌డ్యూక్ ఫ్రాంజ్ పెర్డినాండ్ ( ) ఎ. ఇటలీ

2) అడాల్ఫ్ హిట్లర్ ( ) బి. చైనా

3) ముస్సోలిని ( ) సి. జర్మనీ

4) సన్-యేట్-సేన్ ( ) డి. ఆస్ట్రియా

ఎ) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ బి) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

సి) 1-డి, 2-సి, 3-ఎ. 4-బి డి) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి

[ Turn Over...

16. 1871లో ఆల్సెస్, లోరైన్ ప్రాంతాలను ఫ్రాన్స్ నుంచి స్వాధీనం చేసుకున్న దేశం ఏది? ( )
ఎ) బ్రిటన్ బి) ఇటలీ సి) రష్యా డి) జర్మనీ

17. బ్రిటన్ వంటి పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలు హిట్లర్‌ని సంతృప్తి పరచడానికి గల కారణం ( )
ఎ) హిట్లర్‌కి భయపడి
బి) హిట్లర్ సహాయంతో మరికొన్ని దేశాలను ఆక్రమించుకోవడానికి
సి) సోవియట్ సోషలిజం వ్యతిరేకంగా
డి) వ్యాపార విస్తరణకు

18. రష్యా విప్లవ కాలంలో బోల్షివిక్‌ల నాయకుడు ఎవరు? ( )
ఎ) లెనిన్ బి) స్టాలిన్ సి) కెరెన్‌స్కీ డి) నికోలస్-II

19. గెస్టాపో అనే రహస్య పోలీసు బృందం ఏ దేశానికి చెందినది? ( )
ఎ) చైనా బి) జర్మనీ సి) ఇటలీ డి) ఫ్రాన్స్

20. హిరోషిమా, నాగసాకి అనేవి ఏ దేశానికి చెందిన నగరాలు? ( )
ఎ) జపాన్ బి) అమెరికా సి) రష్యా డి) చైనా

21. తీవ్ర ఆర్థిక మాంద్యం వల్ల సంభవించే ఫలితం ఏది? ( )
ఎ) పేదరికం ఎక్కువగా ఉంటుంది బి) నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది
సి) ధరలు తగ్గిపోవడం. డి) పైవన్నీ

22. క్రిందివానిలో జపాన్ పార్లమెంట్ ఏది? ( )
ఎ) డ్యూమా బి) రీచ్‌స్టాగ్ సి) డైట్ డి) బుండేస్టాగ్

23. మహిళలు పాతివ్రతం, రూపం, మాట, పని అన్న నాలుగు సుగుణాలపై శ్రద్ధ పెట్టాలని భావించిన చైనా పాలకుడు? ( )
ఎ) సన్-యేట్-సేన్ బి) చియాంగ్ కైషేక్
సి) మావో జెడాంగ్ డి) చౌ-ఎన్-లై

24. వియత్నాం యుద్ధంలో అమెరికా ఎందుకు జోక్యం చేసుకోవాలని అనుకున్నది? ( )
ఎ) ఫ్రెంచివారిని వియత్నాం నుంచి పంపించేందుకు
బి) వియత్నాం నుండి జపాన్‌ని తరిమేసేందుకు
సి) కమ్యూనిస్టులు అధికారం చేజిక్కించుకుంటారని
డి) పైవన్నీ

[ Contd...3

25. వియత్నాం ఏ సంవత్సరం ఒకటిగా అయ్యింది? ( )
ఎ) 1974 బి) 1965 సి) 1975 డి) 1980

26. ఈ క్రింది వానిలో సరియైన దాన్ని గుర్తించుము. ( )
ఎ) 21వ శతాబ్దం ఎన్నో ఆశలు, ప్రయోగాలు, ప్రమాదకర పరిణామాల సమ్మేళనంగా మారింది.
బి) మొదటి ప్రపంచ యుద్ధంలో కేంద్ర రాజ్యాలు విజయాలు సాధించాయి.
సి) నానాజాతి సమితి ఏర్పాటులో ఉడ్రోవిల్సన్ కీలకపాత్ర పోషించిన అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకపోవటంతో అమెరికా నానాజాతి సమితిలో సభ్యత్వం పొందలేదు.
డి) అంతర్జాతీయ మహిళల ఓటుహక్కు ఉద్యమ సంస్థ 1916లో ఏర్పడింది.

27. ఈ క్రింది ఏదేశంలో మహిళలు రొట్టె, శాంతి కావాలని నిరసన, ఊరేగింపులు, ర్యాలీలు చేపట్టారు. ( )
ఎ) ఇంగ్లాండ్ బి) జర్మనీ సి) రష్యా డి) ఇటలీ

28. "ఐరోపాలోని ఇతర రాజధానులతో పోలిస్తే మాస్కో అంత శుభ్రంగా కనిపించదు" అన్న భారతీయుడెవరు ( )
ఎ) ఎమ్.ఎన్.రాయ్ బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) జవహర్‌లాల్ నెహ్రూ డి) గాంధీజీ

29. 'యాల్టా' సమావేశంలో పాల్గొనని వారెవరు? ( )
ఎ) చర్చిల్ బి) రూజ్‌వెల్ట్ సి) లెనిన్ డి) స్టాలిన్

30. ఈ క్రింది జతపరచబడిన దానిలో సరైన దాన్ని గుర్తించుము ( )
ఎ) హజల్మార్ షాకిక్ట్ – రష్యా
బి) ముస్సోలినీ – జపాన్
సి) కెన్‌సారోవివా – నైజీరియా
డి) హెూచిమిన్ – జర్మనీ

31. తీవ్ర మాంద్యం నుంచి బయటపడేందుకు ప్రభుత్వం నిధులు ఖర్చుచేసి ఉపాధి కల్పించాలని భావించిన వ్యక్తి ( )
ఎ) జె.ఎం.కీన్స్ బి) హజాల్మర్ షాక్టిక్
సి) జార్జ్ ఆర్వెల్ డి) ఆడంస్మిత్

[ Turn Over...


32. 1942 జపాన్ నియంత్రణలో లేనిదేశాన్ని పటం సహాయంతో గుర్తించండి. (   )

ఎ) ఇండియా

బి) సింగపూర్

సి) కొరియా

డి) తైవాన్




33. క్రింద ఇవ్వబడిన ఉత్తర అమెరికా ఖండంలో 'A' ప్రదేశములో గల దేశం ఏది? (   )

ఎ) అలస్కా

బి) కెనడా

సి) మెక్సికో

డి) అమెరికా

